www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 27, నవంబర్ 2025 పేజీలు:4

## జిల్లా జడ్జిని కలిసిన ఎస్పి సునీతరెడ్డి



- న్యాయ, పోలీసు వ్యవస్థల సమన్వయంతో శాంతి భద్రతల బలోపేతం
- మర్యాదపూర్వక భేటీలో చర్చ

2




# నోటిఫికేషన్ విడుదలతో.. స్థానిక సందడి

## అభ్యర్థిత్వం కోసం పార్టీ పెద్దలను, మద్దతుదారులను ప్రసన్నం చేసుకుంటున్న ఆశావహులు

- మద్దతు ఇచ్చేదానిపై పార్టీ మద్దతుదారునికా. వ్యక్తిత్వానికా అని తేల్చుకోలేకపోతున్న ఓటరు మహాశయుడు

మిర్యాలగూడ/వేములపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్26:

**రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడంతో** స్థానికంలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఐదు మండలాలకు గాను సుమారు 135 గ్రామపంచాయతీలు ఉన్నాయి.ఇందులో కమిషన్ ప్రకటించినటువంటి సర్పంచ్ రిజర్వేషన్లలో మెజార్టీ స్థానాలు జనరల్ ప్రకటించగా తర్వాతి స్థానాలలో ఎస్సీ మరియు బీసీ స్థానాలు ఉన్నాయి ఆయా గ్రామాలలో పరిస్థితుల ను బట్టి ఎస్టీలకు కేటాయించడం జరిగింది.ఇకపోతే మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలలో నవంబర్ 30 నామినేషన్ల ప్రక్రియ మొదలవడం, డిసెంబర్ 14వ తారీఖున ఎన్నికల నిర్వహణ అదే రోజు ఓట్ల లెక్కింపు ఉండడంతో ఇప్పటినుండే గ్రామాలలో సందడి వాతావరనం నెలకొంది. గ్రామాలలో పోటీ కోసం ఉత్సాహంగా ఉన్నటువంటి నాయకులు వారి అభ్యర్థిత్వం కోసం పార్టీ నాయకుల మద్దతు,మరియు గ్రామాల్లోని ఓటరు మహాశయుల మద్దతు కోసం పైరవీలు మొదలుపెట్టారు.సర్పంచి అభ్యర్థిత్వమే కోసమే కాకుండా వార్డు మెంబర్లుగా పోటీ చేయాలనుకునే వారు కూడా వారి వారి స్థాయికి తగ్గట్టు పైరవులు మొదలుపెట్టడం గమనార్హం. ఏది ఏమైనా కానీ గ్రామాల్లో డిసెంబర్ 17 వరకు ఒక రకమైనటువంటి పండగ సందడి వాతావరణం నెలకొంటుంది అనడానికి అతిశయోక్తి కాదని నగ్న సత్యం.



# వర్గాల్లేవ్.. విభేదాలుండవు..

2

- ముగ్గురం సమన్వయంతో ముందుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తాం
- విలేఖరుల సమావేశంలో డిసిసి నూతన అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి






# నేటి నుంచే నామినేషన్లు..

- ధ్రువపత్రాల కోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట అభ్యర్థుల పడిగాపులు
- నామినేషన్‌కు అతి తక్కువ సమయం..
- అధికారులు ధ్రువపత్రాలను వెంటనే అందించాలని అభ్యర్థుల డిమాండ్

2





# వర్గాల్లేవ్.. విభేదాలుండవు..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 26:

వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో వర్గాలకు, విభేదాలకు తావు లేకుండా ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, తాను ముగ్గురం కలిసి సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామని నూతన డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. వనపర్తి డిసిసి అధ్యక్షులుగా ఎంపికైన ఆయన తొలిసారిగా వనపర్తికి వచ్చి ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధిష్టాన నిర్ణయంతో తాను డిసిసి అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రూపు, వర్గ రాజకీయాలకు తావు లేకుండా అందరినీ కలుపుకుకు పోయి కాంగ్రెస్ పార్టీని ఏకతాటికి తెస్తానని చెప్పారు. జిల్లాలో క్యాబినెట్ హోదా కలిగిన చిన్నారెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డితో సమన్వయం చేస్తూ జిల్లా అభివృద్ధికి చేస్తానని చెప్పారు. బిఆర్ఎస్, బిజెపి పోటీనే కావుస్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీనే కావని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు దక్కిన ఫలితాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవి కూడా దక్కవన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి చేసిన కృషిలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ సునీతరెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబరర్౨౬:

వనపర్తి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీతా రెడ్డి బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయమూర్తితో భేటీ అయ్యి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు న్యాయ, పోలీసు వ్యవస్థల సమన్వయంతో ముందుకు సాగుదామని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలు, న్యాయవ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు న్యాయ, పోలీసు విభాగాల కోర్టు ఆదేశాల అమలులో ఖచ్చితత్వం, పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు.

# స్థానిక సమరం.. నేటి నుంచే నామినేషన్లు

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-నవంబర్ 26:



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ఘట్టం నేటి నుంచి ప్రారంభం కానుండటంతో, రాయపర్తి మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అయితే, నామినేషన్ దాఖలు చేయడానికి అత్యవసరమైన కులం (కుల ధృవీకరణ పత్రం), ఆదాయం (ఆదాయ ధృవీకరణ పత్రం) మరియు నివాసం (నివాస ధృవీకరణ పత్రం) వంటి కీలక ధృవపత్రాలు లేక పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధృవపత్రాల జాప్యం కార్యాలయం ఎదుట బారులునోటిఫికేషన్ విడుదలైన వెంటనే, ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇప్పటికీ వాటిని అందించడంలో తాసిల్దార్ కార్యాలయం తీవ్ర జాప్యం చేస్తోంది. కేవలం ఒకటి లేదా రెండు రోజుల్లో నామినేషన్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో, తాసిల్దార్ కార్యాలయం మరియు అనుబంధ సేవా కేంద్రాల ముందు అభ్యర్థులు ఉదయం నుంచే బారులు తీరుతున్నారు. సరైన సమయానికి పత్రాలు అందకపోతే, పోటీ చేసే అవకాశం కోల్పోతామనే భయం వారిలో స్పష్టంగా కనిపిస్తోంది.అభ్యర్థుల ఆవేదన: నామినేషన్ వేయడానికి రిజర్వేషన్ పత్రమే ఆధారం. అధికారుల ఆలస్యం కారణంగా మా రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. పత్రాలు అంధదకపోతే మా కష్టం వృథా అవుతుంది. అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం స్పందించాల్సిన అధికారులు – ఎన్నికల కమిషన్ ఆదేశాల ఉల్లంఘనఇది కేవలం సాంకేతిక సమస్య మాత్రమే కాదు, అభ్యర్థుల రాజ్యాంగబద్ధమైన పోటీ హక్కుకు సంబంధించిన అంశం. అధికారులు, ముఖ్యంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) మరియు గ్రామ పంచాయతీ అధికారి (జి.పి.ఓ.) వంటి సంబంధిత సిబ్బంది ఈ విషయంపై సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సమయంలో ధృవపత్రాల జారీని అత్యవసరంగా పరిగణించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అభ్యర్థుల డిమాండ్ ప్రత్యేక కౌంటర్లు, వేగవంతమైన జారీ తక్షణమే తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, ఆలస్యాన్ని నివారించడానికి వీలుగా, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ యుద్ధ ప్రాతిపదికన కులం, ఆదాయం, నివాస ధృవపత్రాలను జారీ చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేలా, ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డిఓ

- రాయపర్తి, మైలారం, రాగన్నగూడెం, పెరికైడ్ క్లస్టర్ గ్రామాల్లో తనిఖీలు

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్)-నవంబర్ 26:

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్ డి ఓ) టి.సుమ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రాయపర్తి, మైలారం, రాగన్నగూడెం, మరియు పెరికైడ్ క్లస్టర్ గ్రామాలను సందర్శించారు నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును, కోవిడ్ నిబంధనల అమలును ఆమె పర్యవేక్షించారు. ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు సిబ్బంది పనితీరుపై అధికారులకు ఆమె తగు సూచనలు చేశారు ఈ పర్యటనలో ఆర్‌డిఓతో పాటు మండల ప్రత్యేక అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ మరియు తహసీల్దార్ పాల్గొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.



# వనపర్తి పాత బస్టాండ్ లో కనీస వసతులు కల్పించాలి

-4 ఏళ్ల ఐక్యవేదిక పోరాటానికి తలొగ్గిన అధికారులు.
-బస్టాండ్ లో మట్టి దిబ్బలు తొలగించి సీసీ వేయించాలి.
-ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
-ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు విజ్ఞప్తి.
-అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి. సతీష్ యాదవ్.



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి పాత బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి. సతీష్ యాదవ్ కోరారు. పాత బస్టాండ్ ను పునరుద్ధరించాలని నాలుగేళ్లుగా అఖిలపక్ష ఐక్యవేదిక సుదీర్ఘ పోరాటం చేయగా ఆర్టీసీ అధికారులు ఇటీవల పాత బస్టాండ్ ను ప్రారంభించారని ఆయన తెలిపారు. బస్టాండు ప్రాంగణంలో మట్టి దిబ్బలను తొలగించి సీసీ వేయాలని, బస్టాండ్ ముందు మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కల్పించి బస్టాండ్ ప్రాంగణంలో పార్కింగ్ చేసిన కార్లు, ద్విచక్ర వాహనాలను అక్కడి నుంచి తరలించాలని కోరారు. ఈ మేరకు బుధవారం వనపర్తికి వచ్చిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు అఖిలపక్ష ఐక్యవేదిక తరపున పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తకోట వైపు వెళ్లే ప్రతి బస్సును పాత బస్టాండ్ గుండా వెళ్లేట్లు చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, శివకుమార్, రాము, కొత్త గొల్ల శంకర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




# వనపర్తి నూతన ఎస్పీని కలిసిన రాచాల

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీత రెడ్డిని వనపర్తిలోని ఆమె కార్యాలయంలో బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, బీచుపల్లి, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఆంగ్ల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆంగ్ల అధ్యాపకుడు, మాజీ పాత్రికేయులు ఎండి. మహబూబ్ పాషా ప్రతిష్ఠాత్మకమైన సన్‌రైజ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ బిరుదును అందుకుని విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఆంగ్ల సాహిత్యంలో ప్రముఖ కవుల కవిత్వం, వారి రచనా శైలి, భావవ్యక్తీకరణ, సాహిత్య సామాజిక సందర్భాలపై ఆయన చేసిన లోతైన పరిశోధనను విశ్వవిద్యాలయం ప్రశంసించింది.
భాషపై తనకున్న అభిరుచి, సాహిత్యంపై అపారమైన ప్రేమే ఈ పరిశోధనకు ప్రేరణయి నిలిచిందని డా. మహబూబ్ పాషా తెలిపారు. విద్యార్థులకు బోధన చేస్తూనే తన శాస్త్రీయ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేయడం సవాలుతో కూడుకున్నదైనా, అది తనకు ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఆంగ్ల సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ సందర్భంగా తన పరిశోధన ప్రయాణంలో తోడ్పాటును అందించిన గురువులకు, సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అలాగే అన్ని సందర్భాల్లో ధైర్యం నింపుతూ నిలిచిన కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యారంగానికి తన వంతు సేవలను మరింత విస్తరించాలనే సంకల్పంతో ఉన్నట్లు పేర్కొన్నారు.
స్థానిక విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు ఆయనకు ఈ విజయంపై అభినందనలు తెలియజేశారు.

# పేకాట వల్ల అప్పుల పాలై అప్పు తీర్చేందుకు మిర్యాలగూడలో దొంగ తనాలు

## చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

### వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ నవంబర్ 26(ఫోకస్ న్యూస్)**
బైక్ పై తిరుగుతూ మహిళల మెడలో బంగారు గొలుసు లాక్కెల్లిన చైన్ స్నాచింగ్ దొంగని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మందడి వినోద్ తాగుడు బానిసగా మారి పేకాట ఆడుతూ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారి వత్తిడి పెరగడంతో అప్పులు తీర్చేందుకు దొంగ తనాలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఈ నెల 14న మిర్యాలగూడలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు



లాక్కొని వెళ్ళాడు. దొంగిలించిన బంగారాన్ని హుజూర్ నగర్ కి చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మా కి ఇవ్వగా ఆమె శ్రీ రాం ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి రూ. 2లక్షల 30 వేలు లోన్ తీసుకొచ్చింది. ఆ సొమ్ములో 80 వేలు అప్పులు తీర్చి మిగతాది పేకాట లో నష్ట పోయాడు. అయితే మళ్ళీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడ కి వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారి పోయందుకు యత్నించగా అదుపులోకి తీసుకొని విచారించగ నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి 3తులాల 2గ్రాముల బంగారం సెల్ ఫోన్ బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆతని స్నేహితురాలు నజ్మా ని అదుపులోకి తీసుకొని కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభ చాటిన సీఐ సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, ఏ ఎస్సై చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ లను డీ ఎస్పీ అభినందించారు.

# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో టిజీఐఐ సి నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ రఘునందన్ రావు

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 26**





హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ%శీ% నిర్వహించడం జరిగింది. మంగళవారం రాత్రి పాల్గొన్న టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తి మార్గం మనసుకు ప్రశాంతత ఇస్తుందన్నారు. బుధవారం నాడు ఎంపీ రఘునందన్ రావు శ్రీ వీరాంజనేయ స్వామి మందిర ప్రతిష్టప ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పట్టణవాసులు, చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# 108 అత్యవసర సేవలు పగడ్బందీగా నిర్వహించాలి

## ఆడిట్ అధికారి ఫకీర్ దాస్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 26**

జిల్లా 7వ్యాప్తంగా108 అత్యవసర సేవలు నిర్వహణకు పకడ్బందీగా నిర్వహించాలని ఫకీర్ దాస్ అన్నారు. బుధవారం పెద్ద వంగర మండలం



వ రిధి లో ని రెండు 108 వాహనాలను ఎడిట్ చేశారు. ఈ సందర్భంగా వారు అత్యవసర సేవల లో 108 యొక్క ప్రాధాన్యత ఔషధాల తనకి కాలం చెల్లిన మందులు వాటి యొక్క పనితీరుని ఈఎంటి బి వనజ పైలట్ ఏనుగంటి రమేష్ అడిగి తెలుసుకున్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వరుని కృపతో ప్రజలు చల్లంగా ఉండాలి శ్రీ సంగమేశ్వర మందిరంలో సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవం



**నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 26**

భక్తుల కోరిన కోరికలు తీర్చే సుబ్రహ్మణ్యేశ్వర కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఆలయ భజన భక్త బృందం. పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు. బిఎన్.నారాయణరావులు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో సుబ్రహ్మణ్యషష్టి పురస్కరించుకొని భక్తులుపెద్ద ఎత్తున హాజరై సామూహికపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా స్వామివారికి అభిషేకం. ప్రత్యేకపూజలు నిర్వహించి. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదవితరణచేశారు. ఈసర్భంగాబి.ఎన్.నారాయణరావు మాట్లాడుతూ భక్తితో కొలిచిన వారికి కొండంతదేవుడుసుబ్రహ్మణ్యేశ్వరుడు. స్వామిని భక్తితో 11 వారాలు నిష్టతో పూజించినపెళ్లికాని వారికి పెండ్లి. పెండ్లిపిల్లలు పుట్టని వారికిసంతానం.ఆర్థిక ఇబ్బందులు. దంపతుల సమస్యలు. వ్యాపారం తదితర సమస్యలతో బాధపడుతున్న వారు స్వామివారిని కొలిచి 11 వారాలు వారిని కొలిచిన సమస్యలు తొలగిపోతాయన్న నమ్మకం. ఆ సుబ్రహ్మణ్యేశ్వరుని కృపతో భక్తులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతాలతో ఉండాలని వేడుకొంటున్నమన్నారు.

అనంతరం స్వామివారికి హారతి. స్వామి వారి ఉత్సవ విగ్రహ పల్లకి సేవ. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ ద్వారా సుబ్రహ్మణ్య స్వస్తి వైభోపేతంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ భజన భక్త బృందం ఆకుల శివకుమార్. మల్లికార్జున పూర్ణ చందర్. మారేపల్లి చిన్న శివకుమార్. ముంగి మల్లేశం. పిల్లోడురా చన్న. సుధాకర్.

రామ్ రెడ్డి .పరమేశ్వర్. ప్రభు. సుబ్రహ్మణ్యం. మణికంఠ. తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# బీసీలకు తీవ్రమైన అన్యాయం

**రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి**

**నూతన రిజర్వేషన్ల ప్రక్రియను రూపొందించిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.**

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 25**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సూచనమేరకు ఎన్నికల సంఘం విడుదల చేసిన సర్పంచ్ ఎలక్షన్ల రిజర్వేషన్ల కేటాయింపు షెడ్యూల్ లో బీసీలకు విధానపరంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.

బుధవారం డివిజన్ కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో బీసీ నాయకులంతా నిరసనను తెలియజేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన కుమారస్వామి మాట్లాడుతూ, సర్పంచుల రిజర్వేషన్ల ప్రక్రియ రాష్ట్రంలో అత్యంత లోపభూయిష్టంగా ఉందని, రొటేషన్ పద్ధతని, లొట్టపీసు పద్ధతని, వాని బొంద బొష్నాకులని కారణాలు చెప్పి బీసీలకు మొండి చేయి చూపి, బీసీలను ప్రభుత్వాలు బొంద పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, 100% ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ పదవికి రిజర్వేషన్ పరంగా ఎస్టీలకు కేటాయిస్తున్నట్లుగా అధిక బీసీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో కూడా సర్పంచుల స్థానాలు చట్టబద్ధంగా బీసీలకే కేటాయించే విధంగా మార్చాలని దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు.దాదాపు 150 కులాల భాగస్వామ్యం ఉన్న బీసీల్లో, ఉదాహరణకు ఒక మండలంలో 40 గ్రామ పంచాయితీలు ఉంటే అందులో ఒకటో రెండో గ్రామ పంచాయితీలను బీసీలకు కేటాయిస్తే,150 కులాలకు ఏ విధంగానూ న్యాయం చేయలేమని, దీంతో చాలా బీసీ కులాలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కోల్పోవడమే కాకుండా భవిష్యత్తులో బీసీలు వివిధ రంగాల్లో కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని దొనికెన హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లాలోని 482 గ్రామ పంచాయితీలకు గాను కేవలం 19 గ్రామ పంచాయితీలను అంటే 4% మాత్రమే బీసీలకు రిజర్వ్ చేశారని, 42% మాటేమిటో గానీ కనీసం గతంలో ఉన్న 23% కూడా కేటాయించలేదని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలోని 18 మండలాల్లో కురవి, మరిపెడ, ఇంకొన్ని మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో ఏ ఒక్క గ్రామ పంచాయితీ బీసీలకు రిజర్వేషన్ చేయకపోవడం అంటే ఆయా మండలాల్లో “0” రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

అంతేకాకుండా 31 గ్రామ పంచాయితీలు గల తొర్రూరు మండలంలో కేవలం 03 గ్రామ పంచాయితీలే బీసీలకు రిజర్వ్ చేయడం, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో గ్రామ పంచాయితీలు, ఎన్నో మండలాలు ఉన్నాయని అంటే ఆయా గ్రామాల్లో, మండలాల్లో బీసీ జనాభా లేదనా!? ఆయా జిల్లా ల్లోనే బీసీల జనాభా అంత తక్కువగా ఉందనా!? అసలు ప్రభుత్వం ఉద్దేశం ఏంటని ఆయన దుయ్యబట్టారు.

# గొల్లెగూడెంలో అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ప్రారంభం

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 26**




సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని గొల్లెగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాటికశాల జోగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్మించాలనే ఆలోచన చాలా మంచిదని అమ్మ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం పేదవారిని ఆదుకోవడం, చదువుకోవాలని ఉన్నా కూడా వారి ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేని వారికి ఫౌండేషన్ ద్వారా వారిని ఉన్నత స్థాయి చదువులను చదివిపించడమే వారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాటికశాల జోగయ్యను నిర్మల జగ్గారెడ్డి ప్రశంసించడం జరిగింది. అనంతరం జోగయ్య మాట్లాడుతూ గ్రామంలో జన్మించిన ప్రతి ఆడశిశువుకు బాలింతలకు కిట్‌తో పాటు రూ.3,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు,విద్యార్థి,విద్యార్థినుల కోసం సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అమ్మ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధి, మహిళా%–%శిశు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో అమ్మ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జోగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

